క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని వినాయక చౌరస్తా నుంచి ఎస్ఎల్ఎన్ఎస్ డిగ్రీ కళాశాల వరకు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త ఎల్‌టీ లైన్ వేడయంతో పాటు డీటీఆర్‌ల మార్పు వల్ల ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వినాయక చౌరస్తా, పాత బస్టాండ్, శృతినగర్, సంతోష్‌నగర్, పెంటాజీనగర్, ఠాగూర్‌రోడ్, గంజ్, ఆర్బీనగర్, సంజీవనగర్, హన్మాన్‌వాడ ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ


లింగస్వామి

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపల్ కమిషనర్‌గా మిరియాల లింగస్వామి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. అనంతరం 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా 11వ వార్డులో చేపట్టిన పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట మేనేజర్ శారద, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేందర్, సూపర్‌వైజర్ డి.కిరణ్‌బాబు పాల్గొన్నారు.

వార్డు ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలోని వార్డు వార్డు ఆఫీసర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం భువనగిరి మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్స్, ఆర్‌పీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారులు, సిబ్బంది పేర్లు, హోదా, ఫోన్ నంబర్లుతో కూడిన ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాల న్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామలింగం, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రెవెన్యూ అధికారి, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్, సిబ్బంది, రిసోర్స్ పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

భువనగిరిటౌన్ : ఇప్పటి వరకు ట్రేడ్ లైసెన్స్ తీసుకోని వారందరూ తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మున్సిపల్ అధికారులు కోరారు. శుక్రవారం పట్టణంలోని పలు వ్యాపార దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్‌లు అందజేశారు. ట్రేడ్ లైసెన్స్ తీసుకోని నూతన వ్యాపార, వాణిజ్య సంస్థల వారిని లైసెన్స్ పరిధిలోకి తీసురావడమే లక్ష్యంగా స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు తెలిపారు.

కాలువ పరిశీలన

రామన్నపేట : మండలంలోని కొమ్మాయిగూడెంలో పరిధిలో గల ధర్మారెడ్డి కాలువను శుక్రవారం భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధరావు, ఇరిగేషన్ డీఈ కృష్ణారెడ్డి పరిశీలించారు. కాలువ విస్తరణకు చేసిన మార్కింగ్‌ను పరిశీలించారు. కాలువ విస్తరణలో పేదల ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం కోరారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు. వారివెంట ఏఈ గోపాల్ తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

మోత్కూరు : సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరమని మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ డి.బాలాజీ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సీజనల్ వ్యాధులపై పంచాయతీ కార్యదర్శులకు, ఆరోగ్య సిబ్బందికి, ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీఓ పైళ్ల జనార్దన్‌రెడ్డి, మండల వైద్యాధికారి అమరావతి, ఏఓ వర్ధమాన్ కీర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఉపాధి హామీ ఏపీవో పి.కరుణాకర్ పాల్గొన్నారు.

చేనేత రుణమాఫీ అమలు చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : చేనేత రుణమాఫీ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ జన సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీ శ్రీనివాస్‌రావుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి 9నెలలు గడుస్తున్న ఇంకా ప్రక్రియ మొదలు కాలేదన్నారు. వినతిపత్రం అందజేసినవారిలో ప్రధానకార్యదర్శి ఆటిపాముల మహేందర్, గౌరవ అధ్యక్షుడు వేశాల మురళి, వడ్డేపల్లి విష్ణు, గజ్జల రామకృష్ణ, మస్నం రాములు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

భువనగిరిటౌన్ : మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. శుక్రవారం పట్టణంలోని వంజరవాడలో ఐద్వా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి, జిల్లా కమిటీ సభ్యురాలు మాయ రాణి,శ్రావణి, బాలమణి పాల్గొన్నారు.

మార్కెట్‌ను ప్రారంభించాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను ప్రారంభించాలని డీవైఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, సహాయ కార్యదర్శి ఎండీ సలీం అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన సమీకృత మార్కెట్‌ను శుక్రవారం డీవైఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు షేక్ రియాజ్, నరేష్, ఎండి సాజిద్, ఎండి సోహెల్, సయ్యద్ అమన్ పాల్గొన్నారు.

చినుకు రాలక.. విత్తు మొలకెత్తక

కోటి ఆశలతో వానాకాలం సీజన్ సాగును ప్రారంభించిన అన్నదాతలకు నిరాశే ఎదురైంది. తొలకరి వర్షంతో వివిధ రకాల విత్తనాలు వేసిన రైతులు వరుణుడి కోసం ఆశగా ఎదురు చూస్తున్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో ఇటీవల కురిసిన చిరు జల్లులకు రైతులు విత్తనాలు విత్తుకున్నారు. అయితే విత్తనాలు విత్తుకున్నప్పటి నుంచి ఒక్క వాన కూడా సరిగ్గా పడకపోవడంతో విత్తిన విత్తనాలు మొలకెత్త లేదు. అక్కడక్కడా మొలకెత్తినవి ఎండిపోతున్నాయి. దీంతో రైతులు వాటిని కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. వర్షాల కోసం అన్నదాతలు అకాశంవైపు చూస్తున్నారు.


భువనగిరి మండలం వీరవెల్లిలో ఎండిపోతున్న పత్తి మొక్కలు

ఐదెకరాల్లో రెండుసార్లు పత్తి గింజలు పెట్టా



మోత్కూర్ : మొదట్లో కురిసిన వర్షానికి నాకున్న ఐదెకరాల్లో పత్తి గింజలు పెట్టాను. అవి ఎండిపోయాయి. మధ్యలో మరోసారి వర్షం పడటంతో మళ్లీ గింజలు పెట్టాను. ఆ గింజలు ఇప్పుడు మట్టిలోనే ఉన్నాయి. వర్షం గట్టిగా పడకపోవడంతో గింజలు ఉబ్బిపోయి పాడైపోయే పరిస్థితి వచ్చింది. వర్షాలు గట్టిగా పడితేనే మొలకెత్తే అవకాశం ఉంది. ఇప్పటివరకు సుమారు రూ. 45 వేల వరకు పెట్టుబడి పెట్టా.

– దబ్బేటి. చంద్రమౌళి, మోత్కూర్

పెట్టుబడి నష్టపోయే పరిస్థితి



యాదగిరిగుట్ట : తొలకరి వానలు పడగానే రెండెకరాల్లో పత్తి గింజలు పెట్టా. ఒక్కో ప్యాకెట్ రూ. 900 చొప్పున ఆరు ప్యాకెట్లు పెట్టా. కొనుగోలు చేసి ఆరు ప్యాకెట్‌లు తెచ్చి, దుక్కి దున్ని, కూలీలకు డబ్బులు ఇచ్చి, మొత్తంగా రూ.25 వేలు వెచ్చించా. విత్తనాలు నాటినప్పటి నుంచి ఇప్పటివరకు వాన పడలేదు. దీంతో నాటిన విత్తనాలు మొలకెత్తలేదు. పెట్టుబడి నష్టపోయే పరిస్థితి వచ్చింది.

– దయ్యాల బీరయ్య, వంగపల్లి, యాదగిరిగుట్ట

రెండోసారి విత్తనాలు పెట్టించా



ఆత్మకూరు(ఎం) : ఎనిమిది ఎకరాల్లో పత్తి సాగు చేశా. 30 పత్తి ప్యాకెట్లను తెచ్చి విత్తనాలను పెట్టించా. విత్తనాలు సరిగ్గా మొలకెత్తకపోవడంతో మరో 12 ప్యాకెట్లు తెచ్చి మళ్లీ పెట్టించాను. మొత్తంగా రూ. 80 వేలు పెట్టుబడి అయింది. అయినా వర్షాల్లేక పంట దక్కే పరిస్థితి కనిపించడం లేదు.

– బండారి రాములు, రహీమ్‌ఖాన్ పేట, ఆత్మకూరు-ఎం

రూ. 50వేలు పెట్టుబడి పెట్టాను



భువనగిరి : గత నెల చివరలో నాకున్న 5 ఎకరాల్లో పత్తి వేశా. మొదట నాటిన 3 ఎకరాల్లో పత్తి గింజలు మొలిచాయి. అయితే అవి వర్షాలు లేక ఎండిపోతున్నాయి. మిగిలిన 2 ఎకరాల్లో గింజలు పూర్తిగా మొలకెత్తలేదు. దీంతో రెండోసారి మళ్లీ విత్తనాలు పెట్టించాను. వర్షాలు పడకపోతే తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.

– లగ్గాల నవీన్, చీమలకొండూరు

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

బీబీనగర్ : ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని బీబీనగర్, గూడూరు, కొండమడుగు, మహాదేవపురం, రాయరావుపేట్, నెమరగోముల గ్రామాల్లో హెచ్ఎండీఏ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు పంజాల రామాంజనేయులు గౌడ్, జిల్లా నాయకుడు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్, బాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి, బసవయ్య, లక్ష్మయ్య, రాజేష్ బాబు, వెంకటేష్ గౌడ్, ప్రభాకర్, నరేందర్ రెడ్డి, ప్రవీణ్, శ్రీశైలం , లింగేష్, నివాస్ రెడ్డి, రామకష్టారెడ్డి, కొండలు, పండాల రమేష్ గౌడ్, తుపెల్లి కొండల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

కమ్యూనిస్టులు ఏకం కావాలి

సంస్థాన్ నారాయణపురం: కమ్యూనిస్టులు ఏకం కావాలని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సీపీఐ మండల 15వ మహాసభను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఎగరవేశారు. అనంతరం అమర వీరుల స్తూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ లెఫ్ట్ పార్టీలు కలిసి ఒకే జెండా ఒకే గుర్తుతో ముందుకు పోవాలన్నారు. చర్లగూడెం ప్రాజెక్టు నుంచి లిఫ్ట్ ద్వారా రాచకొండలో రిజర్వాయర్ ఏర్పాటు చేసి సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగు నీరు అందించాలన్నారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తు విధానాలపై చర్చించి భవిష్యత్ ఉద్యమాలకు నాంది పలకాలన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. ఈ మహాసభలో పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, యానాల దామోదర్‌రెడ్డి, సత్యనారాయణ, ఇమ్రాన్, చిలువేరు అంజయ్య, పొట్ట శంకరయ్య, కలకొండ సంజీవ, జంగయ్య, జగన్, కందుల లింగమ్మ, దేశిడి నరేందర్ రెడ్డి, రుద్ర రాములు, పల్లె మల్లారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పల్లా వెంకట్‌రెడ్డి

ప్రభుత్వ విద్య, వైద్యంపై నమ్మకం పెంచాలి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రభుత్వ విద్య, వైద్యంపై ప్రజల్లో నమ్మకం పెంచాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని, విద్య, వైద్య సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసవాలను ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే చేయాలన్నారు. వివిధ కారణాలు చెప్పి ప్రసవాల చేయని వైద్యులపై చర్య తీసుకుంటామన్నారు. చౌటుప్పల్‌లోని సీహెచ్‌సీలో వైద్యులు, సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు సరిగాలేదని హెచ్చరించారు. నియోజకవర్గంలో క్లస్టర్ పాఠశాలలను అభివృద్ధి చేస్తే 20వేల మంది విద్యార్థులు పెరుగుతారన్నారు. ఈ సమీక్షలో యాదాద్రి జిల్లా వైద్యాధికారి మనోహర్, చౌటుప్పల్, నల్లగొండ, దేవరకొండ డిప్యూటీ వైద్యాధికారులు యశోధ, వేణుగోపాల్‌రెడ్డి, కళ్యాణచక్రవర్తి, యాదాద్రి భువనగిరి జిల్లా డీఈఓ సత్యనారాయణ,నల్లగొండ డీఈఓ భిక్షపతి, మండలాల వైద్యాధికారులు, ఎంఈఓలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

కాంగ్రెస్ అధికార దాహంతోనే దేశంలో 'ఎమర్జెన్సీ'


మాట్లాడుతున్న రామచంద్రారెడ్డి

భువనగిరి : కాంగ్రెస్ అధికార దాహంతోనే దేశంలో 'ఎమర్జెన్సీ' విధించిందని మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, దళిత మోర్చా జాతీయ కార్యదర్శి కుమార్ అన్నారు. కాంగ్రెస్ ఎమర్జెన్సీ విధించి 50ఏళ్ల పూర్తయిన సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలో ఎమర్జెన్సీ వ్యతిరేక కార్యక్రమ కన్వీనర్ పట్నం కపిల్ ఆధ్వర్యంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కాంగ్రెస్ పార్టీ తీరును వ్యతిరేకించిన ఎడ్ల నారాయణరెడ్డి, దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, వెల్దుర్తి హరినాథ్, దొంత వెంకటేష్, గాదె సత్యనారాయణ, నర్ల నర్సింగ్‌రావు, బిక్షపతి, మోహన్‌లను సన్మానించారు. అంతకు ముందు మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్, మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, వేముల అశోక్, శ్యాంసుందర్‌రెడ్డి, మాయ దశరథ, చందా మహేందర్ గుప్తా, సుర్వి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, రాకేష్ పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : దాతలు సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంఈఓ పి.ప్రభాకర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు పగడాల విజయలక్ష్మి ఉద్యోగ విరమణ సందర్భంగా 120 మంది పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ ఈకార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు టీకే రాజారెడ్డి, జెడ్పీహెచ్ఎస్ బాలికల, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు శ్రీలత, పుష్పలత, ఉపాధ్యాయులు హరిణిశ్రీ, కళావతి, జ్యోతి, సంధ్య, శ్రీనివాస్‌రెడ్డి, స్పెషల్ టీచర్ బోయ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి : బ్యాగులు అందజేస్తున్న ఎంఈఓ ప్రభాకర్, దాత విజయలక్ష్మి

నోట్ బుక్స్, టై, బెల్టులు పంపిణీ

వలిగొండ : మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం చీకటిమల్ల శివ ప్రసాద్, హరిబాబు సోదరులు వారి మాతృమూర్తి విజయ లక్ష్మి జ్ఞాపకార్థం నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు మునగపాటి వరమ్మ, మామిడి కవిత, ప్రశాంతి, ఉషా, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన సింగనబోయిన ఆంజనేయులు శుక్రవారం టై, బెల్టులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

రాజాపేట : మండలంలోని చల్లూరు మల్లవోని చెరువు నుంచి మట్టి తరలింపు విషయంలో ఎమ్మెల్యేపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ దళిత సంఘం నాయకులు మోత్కుపల్లి ప్రవీణ్‌కుమార్, నియోగకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఇంజ నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్యనాయకుల సమావేశంలో వారరు పాల్గొని మాట్లాడారు. నిర్వహించారు. సమావేశంలో నాయకులు గొల్లపల్లి రాంరెడ్డి, నాగిర్తి రాజిరెడ్డి, రాపోలు లక్ష్మారెడ్డి, అంకతి బాలయ్య, శీతాల వీరయ్య, రావుల బాలరాజు, ఎమ్మ నాగరాజు, రాంగాళ్ల అమరెందర్, ఐరేణి రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పేరుతో వీరుల చెరువు దగ్గర పార్కింగ్ స్థలాలను ఆక్రమించుకుని నిర్మాణం చేస్తున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావుకు, ఎంపీడీఓ రాములు నాయక్, తహసీల్దార్ వి. లావణ్యకు వేర్వేరుగా వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, అబ్బయ్య, బొబ్బల ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, కొత్త భాస్కర్‌రెడ్డి, సైరెడ్డి చంద్రారెడ్డి, మజ్జిగ నరేష్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

వలిగొండ : మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన బుర్ర శ్రీశైలంకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి రూ. 60వేల చెక్కును శుక్రవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాకిటి అనంతరెడ్డి, బుర్ర నర్సింహ, బండారు మహిపాల్ రెడ్డి, దామెర అంజయ్య, బత్తిని వెంకటేష్, రెబ్బాసు నరేష్, క్యాదారి నరేష్, కసిరబోయిన మహేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

భువనగిరిటౌన్ : జిల్లాకు మంజూరైన ఇంటిగ్రేటెడ్ డే కేర్ సెంటర్‌ను ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖకు అప్పగించాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పూర్ణచందర్‌రాజు, వెంకటేశం, దశరథ, విందర్, రోమణ్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా సౌకర్యం కల్పించాలని..

వలిగొండ : మండలంలోని ప్రొద్దుటూరు , ఎదుల్లగూడెం గ్రామాలనుంచి వలిగొండ మండల కేంద్రానికి వచ్చే విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరుతూ ఎంఈఓ భాస్కర్ శుక్రవారం కలెక్టర్ హనుమంత రావుకు వినతి పత్రం అందజేశారు. రవాణా సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంతో కోరారు.

వర్షాలు కురవాలని పూజలు

సంస్థాన్ నారాయణపురం : వర్షాలు కురవాలని కోరుతూ మండలంలోని గుజ్జ గ్రామంలోని శివాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. భవాని సమేత బాలగంగాదార స్వామికి జలాభిషేకం చేశారు. మహిళలు బిందెలతో వచ్చి అభిషేకం నిర్వహించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

● కలెక్టర్ హనుమంత రావు

యాదగిరిగుట్ట: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుండ్లపల్లిలో ఉన్న ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని శుక్రవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో నిరుపయోగంగా ఉన్న ఆర్‌వో ప్లాంట్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలన్నారు. హాస్టల్‌లో కిటికీలు, డోర్లు సరిచేయించాలన్నారు. హాస్టల్ పరిసరాలను శుభ్రం చేయించాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆయన వెంట హాస్టల్ వార్డెన్ ఎస్.మౌనిక, పలువురు అధికారులు ఉన్నారు.

భువనగిరి : మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆర్డీఓ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బొల్లెపల్లి గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలలో మధ్యాహ్న వంటలను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సెక్రటరీ, సిబ్బంది ఉన్నారు.


యాదగిరిగుట్ట : విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

మోత్కూరు : మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంటల నాణ్యతపై విద్యార్థులను, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో ఎలాంటి అవకతవకలు జరిగినా చర్యలు తప్పవని వంట నిర్వాహకులను హెచ్చరించారు. వంట గదిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సూచించారు. పాఠశాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ పి.జ్యోతి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.అరవిందరాయుడు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి : జెడ్పీ సీఈఓ

వలిగొండ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జెడ్పీ సీఈవో శోభారాణి అన్నారు. మండలంలోని లోతుకుంటలో గ్రామంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. వంట సామాగ్రిని పరిశీలించారు. అంతకుముందు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ జితేందర్ రెడ్డి, వైద్యాధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహం తనిఖీ

రామన్నపేట : మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాలను గురువారం రాత్రి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జినుకల శ్యాంసుందర్ తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు రికార్డు, వంటగది, సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆయనవెంట వసతిగృహ అధికారులు సుధాకర్, రాజాలు బాయి తదితరులు ఉన్నారు.

ప్రతి దరఖాస్తును పరిష్కరించాలి : అదనపు కలెక్టర్


మోత్కూరు : అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మోత్కూరు : భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అదనపు కలెక్టర్ బి.వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తును పరిశీలించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ పి.జ్యోతి, డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉపేందర్, ఆర్ఐ జాలిగామ సుమన్, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల తహసీల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ వీరారెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులను పరిశీలించారు. భూ భారతి దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట తహసీల్దార్ వి. లావణ్య, ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు ఉన్నారు.

అడ్డగూడూరు : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ వీరా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులపై పూర్తిస్థాయి విచారణ జరిపాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు ,ఆర్ఐ రాజేష్, ఏఆర్ఐ ఉపేందర్, నగేష్ పాల్గొన్నారు.

రాజాపేట : రాజాపేట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆర్డీఓ కృష్ణారెడ్డి శుక్రవారం సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట తహసిల్దార్ అనిత, సీఐ శంకర్ గౌడ్, ఎస్ఐ ఉపేందర్ తదితరులు ఉన్నారు.

నేత్రపర్వంగా ఊంజల్ సేవ


అద్దాల మండపంలో ఆండాళ్ అమ్మవారికి పూజలు చేస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శుక్రవారం నిత్యారాధనలో భాగంగా ఆండాళ్ అమ్మవారికి చేపట్టిన ఊంజల్ సేవ నేత్రపర్వంగా సాగింది. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఆలయ వీధిలో సేవను ఊరేగించారు. అనంతరం ఆ ల య మండపంలోని వేదికపై అమ్మవారిని అధిష్టింపజేసి ఊంజల్ సేవోత్సవం నిర్వహించారు. ఆండాళ్ అమ్మవారికి ఇష్టమైన నాదస్వరం వినిపించారు. ఇక ప్రధానాలయంలో సంప్రదాయ పూజలు కొనసాగాయి.

ఉపాధ్యాయులు సమాజ మార్గ నిర్దేశకులు


పౌర సన్మాన పత్రం అందజేసి సన్మానిస్తున్న రవికుమార్, ఉపాధ్యాయులు

చౌటుప్పల్ : ఉపాధ్యాయులు సమాజ మార్గ నిర్దేశకులని తెలంగాణ గురుకుల విద్యా సంస్థల సెక్రటరీ సీహెచ్.రవికుమార్ అన్నారు. బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన కె.సరోజమ్మ సన్మానోత్సవ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతస్థాయికి ఎదగడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. సరోజమ్మ మాట్లాడుతూ విధి నిర్వహణలో అందరి సహకారం లభించిందన్నారు. కార్యక్రమంలో టీఆర్ఈఐఎస్ డిప్యూటీ సెక్రటరీ సీహెచ్.ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

తుర్కపల్లి : మండలంలోని మాదాపూరం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2000 – 2001లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భూక్య రవిందర్, నరేష్, రేఖ, పోచయ్య, మధు, శంకర్, బాలకృష్ణ, చంద్రమౌళి, రాజిరెడ్డి, భాస్కర్ రెడ్డి, శ్రీలత, పాషా, వరలక్ష్మి, సంతోషిని, మంజుల, బాలమణి పాల్గొన్నారు.

పాల సంఘాల చైర్మన్ల ఎన్నిక

మోత్కూరు : మండలంలోని ముశిపట్ల, పనకబండ, పాలడుగు గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల ఎన్నికలను శుక్రవారం నిర్వహించారు. ముశిపట్ల పాల సంఘం చైర్మన్‌గా తండ అనసూయ, డైరెక్టర్లుగా కేమిడి వనజ, బండారు భారతమ్మ, కాకులారపు మాధవి ఎన్నికయ్యారు. పనకబండ గ్రామ పాల సంఘం చైర్మన్‌గా లోతుకుంట లచ్చయ్య, డైరెక్టర్లుగా లోతుకుంట యాదయ్య, గురజాల దశరథ, బోటిక అంజయ్య ఎన్నికయ్యారు. పాలడుగు శ్రీరామ పాల ఉత్పత్తిదారుల సంఘం చైర్మన్‌గా మిడిదొడ్డి పురుషోత్తం, డైరెక్టర్లుగా సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కందికట్ల అచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా మంచాల జంగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరక్టర్‌లుగా కొండూరి ముత్యాలు, యాదగిరి, బైకని ఐలయ్య, బెల్లంకొండ నర్సింహ, వేమిరెడ్డి రాంరెడ్డి, చంద్రమ్మ, నర్సింహ, శ్రీను, ఎల్లయ్యను ఎన్నుకున్నారు.

రాజాపేట : మండలంలోని పారుపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. పాల సంఘం చైర్మన్‌గా కాలె భిక్షపతి, డైరెక్టర్లుగా చీర లావణ్య, వంచ నాగేషమ్మలను ఎన్నుకున్నారు. రేణికుంట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్‌గా పోసుగొండ మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా కోరె వీరయ్య, పుప్పాల సిద్ధులు ఎన్నుకున్నారు.

మోటకొండూరు : మండలంలోని కాటెపల్లి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా సుదగాని విజయ, డైరెక్టర్‌గా బండ ఐలయ్యను ఎన్నుకున్నారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తి మదర్ డెయిరీ పాల సంఘం ఎన్నికను శుక్రవారం నిర్వహించారు. చైర్మన్‌గా మల్లం కిష్టయ్య, డైరెక్టర్‌గా గుండు లక్ష్మమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.